దాపరికం

మద్దెర్ల రమేష్

ఆదివారం కావడం చేత రోజు కన్నా కాస్త ఆలస్యంగా నిద్ర లేచినా రోజు వారీ ఇంటి పనులన్నీ ఒక్కొక్కటీ పూర్తి చేసుకుంది సంధ్య.

సంధ్య భర్త సందీప్. గవర్నమెంట్ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నా, కాస్త మెరుగైనా జీవితం గడపాలనే కోరిక ఉన్నవాడు కాబట్టి, తనకున్న దాంతోనే రొటేషన్ చేసుకుంటూ చిన్న చిన్న వ్యాపారస్థులకు వడ్డీకిచ్చి, రోజూ ఉదయం, సాయంత్రం వసూళ్ళకు తిరుగుతుంటాడు. రోజువారీ కట్టేవాళ్ళు కడతారు. రెండు మూడు రోజుల కొకసారి కట్టేవాళ్ళు కడుతుంటారు. మరికొందరు వ్యాపారంలో నష్టం రావడం వల్లనో, వాళ్ళ రోజువారీ ఖర్చులకు సరిపోకపోవడం వల్లనో సందీప్‌కు డబ్బు కట్టలేకపోయి ముఖం చాటేస్తుంటారు. అలా ఆవారంలో కనిపించకపోయిన వాళ్ళ కోసం ప్రతి ఆదివారం పని కట్టుకొని వాళ్ళ ఇళ్ళకు వెళ్ళి మాట్లాడి వస్తూంటాడు సందీప్.

ఈరోజు కూడా అలాగే బయటికి వెళ్ళాడు. సమయం తొమ్మి దిన్నర దాటి పది కావొస్తుంది. తను, భర్త చిన్ను టిఫిన్ చేసిన ప్లేట్లు, అవ్వీ కడిగి ఎక్కడివక్కడ సర్దుకుని, మళ్ళీ మధ్యాహ్న భోజనాల ఏర్పాట్లు చూసు కుంటూ వంట గదిలోంచి -

"ఒరేయ్ ! చిన్నూ... హోం వర్క్ అన్నీ పూర్తి చేసుకున్నావా?" అంది సంధ్య.

"ఆ.... కంప్లీట్ అయినయి మమ్మీ..." అన్నాడు చిన్నూ మధ్య గదిలో నుండి.

"నాన్న బట్టల దగ్గరేం చేస్తు న్నావురా?" మధ్య గదిలోంచి విన పడిన మాటను గమనించి అటువైపు తలను సాచి చూస్తూ అడిగింది.

"ఏం లేదు మమ్మీ, నా ఎరైజరు ఇక్కడ పడిపోతే తీసుకుంటు న్నాను" అని చెబుతూ చిన్ను మళ్ళీ ముందు గదిలోకి వెళ్ళి, వెంటనే వంట గదిలోంచి వచ్చి ఫిల్టర్ నుండి నీళ్ళు పట్టుకొని గటగటా త్రాగేసి మళ్ళీ ముందు గదిలోకి వెళ్ళాడు.

సంధ్య సండే స్పెషల్ వంట కాన్ని గురించి ఆలోచిస్తూ ఏర్పాట్లు చేసుకుంటూ చారుకూడా చేస్తే బాగుం టుందని నిర్ణయించు కొని, చారులోకి కరివేపాకు కోసం చూస్తే అది కని పించలేదు. వెంటనే

"చిన్నూ ఇలా రా" అని పిలి చింది.

"ఏంటి మమ్మీ" అంటూ వాడొచ్చాడు.

"ఇదిగో ఈ రూపాయి తీసు కెళ్ళి కూరగాయలమ్మే కొట్లో కరివేపాకు పట్టుకురా..." అంది.

"మమ్మీ.... నాకు చాక్లెట్...." నసి గాడు వాడు.

"ఇదిగో....వెధవ నీకెప్పుడూ లంచం కావాలి తీసుకో" అంటూ మరొక రూపాయి బిళ్ళ వాడి చేతిలో పెట్టింది.

అవి తీసుకొని చెంగున గెంతు వేసి బయటికి ఉరికాడు వాడు. చిన్నూ సెకండ్ క్లాస్ ఇంగ్లీషుమీడియం చదువుతున్న చురుకైన కుర్రవాడు. ఆ వాడలో పిల్లలంద ర్లోకి తెలివైన వాడే.వాడి క్లాసులో కూడా ఎప్పుడూ ఫస్టు ర్యాంకు వాడిదే. ఆ వాడలో పిల్లలందరి తోనూ వాడు చాలా కలివిడిగా తిరుగుతాడు. ఆవాడలోని పిల్లలకే కాదు పెద్దవాళ్ళకు కూడా చాలా మందికి వాడంటే చాలా ఇష్టం. అందరిళ్ళలోనూ స్వంతఇంట్లో తిరిగినట్టుగా తిరుగుతాడు వాడు. వాడి హోంవర్క్ అయి పోయిం దంటే వాడు ఎప్పుడు ఎవరింట్లో ఉంటాడో వాడి మమ్మీకి డాడీకి మాత్రం తెలీదు. ఎక్కడ ఎంతసేపు తిరి గినా మళ్ళీ వాళ్ళమ్మ గాబరా పడకుండా ఒకసారొచ్చి కనపడి వెళుతుం టాడు. అందుకే సంధ్య కెప్పుడూ వాడంటే పంచప్రాణాలు.

చిన్నూ బయటికి వెళ్ళి పదినిమిషాలుదాటింది.కూరగాయ లమ్మ కొట్టుకు వెళ్ళడానికి రెండు దారులున్నాయి. ఒకటి గ్రామ పంచాయితీవారు వేయించిన సిమెంటు రోడ్డు. ఆ రోడ్డుపై నుండి వెళితే ఓ ఫర్లాంగు దూరానికి కొద్ది తక్కువగా ఉంటుంది.రెండోది ఆ కాలనీలో ప్లాట్లు కొనుక్కొని ఇండ్లు కట్టకుండా ఉన్న ఖాళీ జాగాల్లోంచి అడ్డంగా నడుచు కుంటూ వెళ్ళితే చాలా దగ్గర కానీ ఆ దారి ముళ్ళ పొదల్లోంచి ఉంటుంది. ఈ సంవత్సరం వర్షాలు కూడా బాగా పడడం వల్ల ముళ్ళ పొదలు, పూల తీగలు ఇతర పిచ్చి చెట్లు చాలా గుబురుగానే ఉంటాయి. అందుకే ఆ దారి నుండి ఎక్కువ మంది నడవరు.

సంధ్య వాడి కోసం ఎదురు చూస్తూ, ఏ దారిలో వెళ్ళాడానని ఆలోచిస్తుంది -

సంధ్య అనుకున్నంతా అయింది. ఎవరో ఒకబ్బాయి పరుగున వచ్చి

2005 రామాకవితల పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన కవిత.

గుండెశబ్దం

ఆత్మ ఆనవాళ్ళు కోల్పోతోంది...,
శరీరం శవంలా నడుస్తోంది...,
సూక్ష్మభాండంలో
ఒక అమృత బిందువు చిందినట్లు
అనురాగపు అలల తీరాన
ఒక గుండె దొరికినట్లు
ఈ జీవితం జీవచ్ఛవమవుతుందనేది శుభవార్త..,
కన్నీటితో కదిలే ఆకారాల వలె
ఆశలు సాగిపోతున్నాయి
ఎందుకీ నిరీక్షణ?
ఎవరికి కావాలి ఈ సంరక్షణ?
అయినా...,
ఎవరో వచ్చి ఆదరిస్తారనే ఆశ...,
అలాంటపుడు ఆ వచ్చేదెవరు?
నేస్తంలా కనిపిస్తున్న కన్నీటి బిందువులా?
నాకు నేనే భ్రమిస్తున్న భావజాలపు నీడలా?
అందుకే...,
నాకు నిదుర వస్తే బావుండుననిపిస్తోంది
ప్రపంచాన్ని మరచిపోవచ్చు...,
నాది..., నా వాళ్ళు అనే బంధాల్ని తుడిచేయచ్చు...,
ఈ నాటకానికి తెరదించేయచ్చు...,
ఉన్నది ఒకటే సత్యం..., అది స్వార్థంతో పాతేయబడింది
ఉన్నది ఒకటే చలనం అది ఆశతో ముడిపడిపోయింది
ఉన్నది ఒకటే బంధం... అది నిర్వికారంగా శూన్యంలో
ఒంటరిగా తిరుగుతోంది...,
అయినా
ఎవరది దూరంగా...,
మసకమసకగా...,
అనురాగానికి చిహ్నంగా
ఆత్మలో ఆత్మగా...,
ఆత్మ సాక్షిగా..,
సజీవ అక్షరంలా...,
కనిపిస్తోంది..., వినిపిస్తోంది..,
నా 'శ్రీరామ నామం
అదే నాకంటూ మిగిలిన గుండెశబ్దం..,.

- శైలజామిత్ర

"ఆంటీ....ఆంటీ...మీ చిన్ను...మీ... చిన్నూ.... అక్కడ...."

''ఆఁ.....ఏంటీ....అక్కడ...'' ఆత్రుతగా అడిగింది.

"అక్కడ... చెట్ల దగ్గర పడిపోయిండు" ముద్దముద్దగా చెప్పిన ఆ పిల్లాడి మాటలు సంధ్య గుండెలో బాంబు పేలినంత భయాన్ని కలిగించాయి.

"ఏమైంది రా.....ఎక్కడ రా...." అంటూ వణుకుతున్న గొంతులో ఏవేవో అనుకుంటూ పరుగుపరుగున బయటికి వచ్చేసింది.

క్షణాల్లో చిన్నూ పడిపోయున్న చోటికి వచ్చేసింది. అప్పటికే అక్కడ నలుగురైదుగురు ఆ వాడ ఆడవాళ్ళు, ఒకరిద్దరు మగవాళ్ళు వచ్చి ఉన్నారు. ఒక మధ్య వయస్సు ఆడ మనిషి చిన్నుని ఎత్తుకొని వస్తూంది.

సంధ్య ఒక్క ఉదుటున వెళ్ళి వాడిని తనఒడిలోకి తీసుకొని "చిన్నూ... ఏమైందిరా... అయ్యో ! చెప్పరా...." అంటూ ఏడుస్తూంది.

చిన్నూ కళ్ళు తేలవేసి స్పృహ కోల్పోయినట్టుగా ఉన్నాడు.

"చిన్న పిల్లల్ని ఈ దారిలో ఎందుకు పంపిస్తరో" అని ఎవరో అంటున్నారు. సంధ్య భయం ఎక్కువైపోయింది.

"పాము కిట్ల కరిచిందేమో చూడండి" అంటున్నాడింకొక ఆయన. సంధ్యకు ఇంకొంచెం భయమెక్కువైపోయి పెద్దగా ఏడుస్తోంది.

"ఆగు... ఆగు... ఏడ్వకు...." అంటూ ఒకామె వాడి కాళ్ళు పట్టి చూస్తోంది. మరొకామె చేతులు చూస్తోంది.

చిన్నూకి పాము కరి చిందన్న విషయం వాళ్ళ వాడలో అందరికి తెలిసిపోయినట్టుంది. ఆ ఇండ్లల్లోని ఆడవాళ్ళందరూ వచ్చేశారు. వాళ్ళింటిని అంటి పెట్టుకొని ఉండే ఇంటామె అక్కడికి రావడంతోనే సంధ్య చేతుల్లో నుంచి చిన్నూని తాను తీసుకుంది. ఆ వాడలోని ఆడ వాళ్ళందరూ ఒకళ్ళ తర్వాత ఒకళ్ళు చిన్నుని బుగ్గలు పట్టి "చిన్నూ... చిన్నూ..." అని పిలుస్తున్నారు.

చిన్నూ "ఊ... ఊ...." అని మెల్లిగా అంటున్నాడు. కళ్ళు తెరవలేకపోతున్నాడు. కనుగుడ్లు తెల్లగా కనిపిస్తున్నాయి.

అక్కడికి వచ్చిన వాళ్లలో ఎవరో పరుగున వెళ్ళి వేపాకులు తీసుకొచ్చి ఆకుల్ని నలిపి వాడి నోట్లో పెడుతున్నారు. చిన్నూ ఆ ఆకుల్ని నాలుకతో బయటికి తోసేస్తున్నాడు. ఒక్కొక్కరూ ఒక్క మాదిరిగా ఏవేవో అంటున్నారు. వారి మాటలు విని సంధ్య ఇంకా బోరున ఏడుస్తోంది. అందరూ అలాగే గుంపుగా నడుస్తూ ఇంటి ముందుకు వచ్చారు.

"ఆలస్యం చేయొద్దు త్వరగా హాస్పిటల్‌కు నడవండీ...." అని ఒక యువకుడు తొందరపెట్టాడు. సంధ్య ఏడుస్తూనే ఇంట్లోకి వెళ్ళి సందీప్‌కు ఫోన్ చేసింది. ఎవరో వెళ్ళి ఒక ఆటో తీసుకొచ్చారు.

సంధ్య, ఓ ఇద్దరు ముగ్గురు ఆడవాళ్ళు ఆటో లోపల కూర్చున్నారు. హాస్పిటల్‌కు వెళదామని తొందరపెట్టిన యువకుడు డ్రైవర్‌తో పాటు ముందు కూర్చున్నాడు. ఆటో బయలుదేరింది. ఆ వెనకాలే ఆ గుంపంతా కదిలింది.

❖ ❖ ❖

ఆ వాడ వాడంతా హాస్పిటల్‌లో గుమికూడారు. చిల్డ్రన్ స్పెషలిస్ట్ అయిన ఆ డాక్టర్, ఆ ఊళ్ళో వేరే హాస్పిటల్స్‌లో రౌండ్స్‌కు వెళ్ళాడు. డాక్టర్ రావడానికి కొంత ఆలస్యమైంది. అంత సేపు ఆ వాడ ఆడవాళ్ళందరూ చిన్నూ చేష్టల గురించి చెప్పుకుంటూ బాధపడుతున్నారు. ఏడ్చేవాళ్ళు ఏడుస్తున్నారు. సంధ్య ఏడుపు హాస్పిటలంతా వినపడుతుంది.

సంధ్య ఫోన్ కాల్‌ను తన సెల్‌లో రిసీవ్ చేసుకున్న సందీప్ వెంటనే వచ్చేశాడు. ఏం జరిగిందో తెలుసుకోవడానికంటే ముందే అతని కండ్లల్లో నీళ్ళు తిరుగుతున్నాయి.

సందీప్ చుట్టూ వున్న అతని స్నేహితులందరూ "ఏం కాదు. డాక్టరు చాలా ఎక్స్‌పర్టు. పాము కరిచిన కొద్ది సేపట్లోనే తీసుకొచ్చాం కాబట్టి ఏం ఫరవాలేదు. త్వరలోనే షార్ప్ అవుతాడు. భయపడవలసిన పని లేదు..." అని ఒక్కో మాదిరిగా ధైర్యం చెబుతున్నారు.

"నోట్లోంచి నురుగులు రావట్లేదు కాబట్టి భయం లేదు. డాక్టరిచ్చే ట్రీట్‌మెంట్‌తో వెంటనే లేస్తాడు." అని సందీప్ దగ్గరి స్నేహితుడింకొకతను సందీప్ భుజం తడుతూ చెప్పాడు.

సందీప్‌కు ఈ మాటలేవీ వినపడట్లేదు. కండ్లలో నుంచి ధారగా నీరు కారిపోతోంది. కళ్ళు మసక మసకగా కనిపిస్తున్న చిన్నూనే చూస్తున్నాడు.

"డాక్టరొచ్చేశాడు" ఎవరో అన్నారు.

అందరూ దారిస్తున్నట్టుగా పక్కకు తొలిగారు. వాళ్ళ మధ్యలోంచి డాక్టరు చిన్ను దగ్గరికి వచ్చి స్టెత్‌తో పరీక్షించాడు. డాక్టరు పరీక్షిస్తున్నంతసేపు అందరూ నిశ్శబ్దంగా ఉన్నారు.

డాక్టరు "ఏం జరిగింది?" అనడుగుతూ చిన్ను కనురెప్పల్ని లేపి చూసాడు. మరొకసారి, ఎవరో లేపి పట్టుకుంటే స్టెత్‌తో

భవిష్యత్తులో

డాక్టర్లు / ఇంజనీర్లు

సాఫ్ట్‌వేర్ / ఎం.బి.ఏ

ప్రొఫెషనల్స్‌గా

మీ పిల్లలను తీర్చిదిద్దాలనుకుంటున్నారా?

ఐతే ఇక ఆలస్యం ఎందుకు?

మీ భావి అవసరాలకు

వెంటనే సంప్రదించండి.

మొబైల్ : 9848784068

వెనుక వైపు మళ్ళీ హార్ట్ దగ్గరా చూసి

"ఆల్ రైట్ నో ప్రాబ్లమ్" అన్నాడు. అందరూ ఒకసారి ఊపిరి పీల్చుకున్నా, సంధ్య దుఃఖం మాత్రం ఆగలేదు.

"ప్రాబ్లమేంది సార్" అడిగాడు సందీప్ ఫ్రెండ్. అతనికి డాక్టరుగారితో కొంత పరిచయ మున్నట్టుంది.

"నో ప్రాబ్లమ్..ఇంజక్షన్ చేస్తారు. త్వరలోనే కంట్రోలవు తుంది" అంటూ డాక్టర్ తన కన్సల్టేషన్ రూము లోకి వెళుతుండగా సందీప్ ఫ్రెండ్ కూడా డాక్టరు ననుసరించాడు.

❖ ❖ ❖

డాక్టరుగారి ప్రిస్క్రిప్షన్ ప్రకారం ఓ అయిదు నిమిషాల్లో చిన్నూకి ఓ ఇంజక్షను, ఓ సెలైన్ బాటిలూ ఎక్కించారు. అంత చిన్నవాడైన చిన్నూకి సెలైన్ బాటిల్ ఎక్కిస్తుంటే సంధ్యకి దుఃఖం మళ్లీ ముంచుకొచ్చింది. "ఎన్ని ఇంజక్షన్లు సెలైన్ బాటిల్లు ఎక్కించినా ఫరవాలేదు నా కొడుక్కి ఏం కాకుండా ఉంటే చాలు" అని లోలోన అనుకుంటూ ఏడుస్తుంది.

సందీప్‌ది కూడా అదే మానసిక స్థితి. అక్కడున్న వాళ్ళందరిదీ కూడా అదే మాట.

డాక్టరు గారితో లోపలికెళ్ళిన సందీప్ స్నేహితుడు ఐదు నిమిషాల తర్వాత బయటికి వచ్చి, సందీప్‌ను సంధ్యను లోపలికి తీసుకు వెళ్ళాడు.

❖ ❖ ❖

సందీప్, సంధ్య ఇద్దరూ లోపలికి వెళ్ళారు. వాళ్ళను చూసి డాక్టరు "అలా కూర్చోండి" అని అతనిఎదురుగా ఉన్న బోర్డ్‌ను చూపించాడు. ఆ ప్రక్కనే సందీప్ ఫ్రెండ్ కూర్చున్నాడు.

సంధ్య దుఃఖాన్ని ఆపుకుంటూ కళ్ళను తుడుచుకొని సందీప్ ప్రక్కనే కూర్చుంది.

"పిల్లల్ని కనగానే కాదండీ వాళ్ళను జాగ్రత్తగా చూసుకోవాలి. మీకింత నిర్లక్ష్యమైతే ఎలా?" అన్నాడు డాక్టర్ సందీప్‌ను చూస్తూ. సందీప్‌కు ఏమనాలో తెలియక సంధ్య మొహం చూసాడు.

సంధ్య తానే ఏదో అపరాధం చేసా నన్న భారంతో డాక్టరును చూస్తూ "నేను వాడు రోడ్డు మీది నుంచి వెళతాడనుకుని కరివేపాకు తెమ్మని పంపానండి. కానీ వాడే ఆ దారిలో వెళ్ళాడు..." అంటూ మళ్ళీ ఏడ్చింది.

"కరివేపాకు తేవడానికి పోవడం వల్ల వచ్చిన బాధేమీ లేదమ్మ ఇప్పుడు" అన్నాడు డాక్టరు.

"అటు పోవ డం వల్లనే కదా సార్ ఇప్పుడు...." అని సందీప్ ఏమో అనబో యాడు. డాక్టర్ అతన్ని అర్థోక్తిలో ఆపేస్తూ.

"ముందుగా మీరు జాగ్రత్తగా ఉంటే ఈ సమస్యలేమీ రావు" డాక్టరు సందీప్‌ను మందలిస్తున్నట్టుగా అన్నాడు.

సందీప్, సంధ్య ఇద్దరూ డాక్టరును ఆశ్చర్యంగా చూసారు.

డాక్టరు సంధ్యను చూస్తూ-"ముందుగా మీ ఆయన్ను నువ్వు కంట్రోల్లో పెట్టుకుంటే మీకిలాంటి బాధలేవీ రావు. ఇక మీదటైనా మీ ఆయన్ని దురలవాట్లు మాన్పించు" అన్నాడు డాక్టరు.

ఇద్దరూ మళ్ళీ ఆశ్చర్యంగా డాక్టరును చూసారు.

"ఏమిటీ ఇద్దరూ అలా చూస్తున్నారు? మీ ఆయనకు తాగుడలవాటు ఉందా లేదా" సంధ్యని సూటిగా చూస్తూ అడిగాడు.

"లేదు డాక్టర్ ఆయనెప్పుడూ ఇంట్లో తాగరు" అంది సంధ్య.

"బయట తాగి వస్తారా?"

"ఏమో తెలియదు. ఎప్పుడూ తాగి నట్టుగా కనబడరు?"

"అంత గుట్టుగా ఎలా మేంటేన్ చేస్తు న్నారు సార్"అని నవ్వుతూ సందీప్‌ను అడిగాడు.

"లేదు సార్ నేనెప్పుడూ తాగను. ఎప్పుడైనా ఫంక్షన్స్ అవ్వీ జరిగితే ఏదో లైట్‌గా తాగుతాను"అన్నాడు తాను తాగుతాననే విషయం సంధ్య ముందు చెబుతున్నందుకు సిగ్గుపడుతూ.

"ఐతే దొంగచాటుగా బాటిల్ ఏమైనా తెచ్చుకొని ఇంట్లో దాచుకున్నావా ఏమిటి?" అనడిగాడు డాక్టరు.

"లేదు సార్ అలాంటిదేమీ లేదు" అన్నాడు సందీప్.

"అయితే మీ వాడికి లిక్కర్ ఎలా దొరి కింది?" డాక్టర్ ప్రశ్నకు ఇద్దరూ ఉలిక్కిపడ్డట్టుగా డాక్టర్‌ను చూసారు. ఒక్కసారిగా ఉలిక్కిపడింది సంధ్యనే.

"లేదు సార్ అలాంటిదేమీ మా యింట్లో ఉండదు" ఇద్దరూ ఒకేసారి అన్నారు.

"మొత్తానికి ఏదో మత్తు పదార్థం మీ అబ్బాయి కడుపులో పడింది" అన్నాడు డాక్టరు.

మత్తు పదార్థమా? ఏమై ఉంటుంది? సంధ్య సందీప్ ఇద్దరూ ఆలోచనలో పడ్డా సందీప్ ముందుగా తేరుకొని దిగ్గునలేచి ప్యాంటు షర్టు జేబులన్నీ వెతుక్కున్నాడు.

"ఏమిటి సార్! ఏమిటా విషయం' గుట్కాలాంటిదేమైనా తినే అలవాటుందా?" అనడిగాడు డాక్టర్.

"అవును సార్ ప్రతిరోజూ గుట్కా

చినుకు మాసపత్రిక నిర్వహణలో సాహిత్య సాంస్కృతిక వేదిక కార్యక్రమంగా జులై 1,2007న తెలుగు భాషా వైభవం నృత్యకార్య క్రమాన్ని నిర్వహించిన సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతున్న చినుకు ప్రధాన సంపాదకులు నండూరి రాజగోపాల్, చిత్రంలో ఎడమనుండి వ్యాఖ్యాత దామోదర గణపతిరావు, చినుకు సబ్‌ఎడిటర్ లంకె జనార్దన్, అన్నయ్యాఛారిటీస్ వ్యవస్థాపకులు బోండా శ్రీనివాస రావు, ప్రముఖ పారిశ్రామికవేత్త కళోద్ధారక పుట్టా జగన్మోహనరావులు ఉన్నారు.

తింటాను. కానీ ఈవిషయం మా ఆవిడకే కాదు. నా స్నేహితులకు కూడా చాలా మందికి తెలియదు. ఎప్పుడో ఒంటరిగా ఉన్నప్పుడు నోట్లో వేసుకుంటాను" అన్నాడు తన దొంగతనం బయటపడిపోయిందన్నట్టుగా ఫీలవుతూ.

"అదే మీ అబ్బాయిని ఈ ఇబ్బందిలో పడేసిందీరోజు అవునా?" అనడిగాడు డాక్టరు. "అవును సార్, నా జేబులో ఉండాల్సిన గుట్కా కనిపించట్లేదు" అన్నాడు.

అప్పుడు సంధ్యకు ఉదయం జరిగిన సంఘటనంతా గుర్తుకు వచ్చింది. అంటే తను వంటగదిలో తన పనిలో తానుండగా, మధ్య గదిలోకి వచ్చినప్పుడు, అక్కడ పడి ఉన్న గుట్కా ప్యాకెట్ తిని ఉంటాడు. అప్పుడు వెంటనే వచ్చి మంచినీళ్ళు కూడా తాగాడు. ఆ వెంటనే తను చిన్నుని కరివేపాకు కోసం బయటికి పంపింది.

ఈ విషయమే జరిగింది జరిగినట్టు డాక్టరుతో చెప్పింది. "అవును. మీ ఆయన బట్టలు మార్చుకుంటున్నప్పుడు ఆ గుట్కాపాకెట్ అగుపడి ఉంటుంది. అది సోపు పొట్లమేమోనని మీ అబ్బాయి తిని ఉంటాడు. వెంటనే మంచి నీళ్ళు కూడా తాగాడు కాబట్టి వాసన వచ్చే అవకాశం కూడా లేదు. దాన్ని మీరెవ్వరూ గుర్తించక పాము కరిచిందేమోనని భయపడ్డారు అంతే. గుట్కా చాలా శక్తివంతమైన మత్తు పదార్థం. పెద్దవాళ్ళను సైతం అది ఎంతో అయోమయంలో పడవేస్తుంది. ఒక క్వార్టర్ బాటిల్ లిక్కర్ తాగినంత తృప్తినిస్తుంది. అది తినే వాళ్ళకు, అంటే చిన్నవాళ్ళపై ఎంత ప్రభావం చూపగలదో అర్థం చేసుకోవచ్చు.

ఇప్పుడు మీ అబ్బాయికి అది అంత ప్రభావాన్ని చూపింది. సాధారణంగా చిన్న పిల్లలు అలాంటి మత్తు పదార్థాన్ని అంత ఎక్కువ మొత్తంలో తిన్న మొదటిసారి కక్కుకుంటారు. కక్కుకున్న కొద్దిసేపట్లో అర్ధగంటకో, గంటకో స్పృహలోకి వస్తారు. కానీ మీ అబ్బాయి అలా కక్కుకోలేదు. పూర్తిగా మత్తులోకి జారిపోయాడు. అంటే ఐదారు గంటలకు పైగా మత్తులోనే ఉంటాడు. మోతాదు పెరిగితే ఇంకా ఎక్కువ సమయం పట్టవచ్చు. అంతసేపు అతని ఒంట్లో ఉన్న శక్తి పూర్తిగా క్షీణించి ఇంకా ప్రమాదమైనా జరగొచ్చు" అని డాక్టర్ వివరించాడు.

సంధ్య, సందీప్, అతని స్నేహితుడు "ఇప్పుడా ప్రమాదం తప్పినట్టేనా డాక్టర్!" అనడిగారు.

"ఆ తప్పినట్టే. ఆ ఇచ్చిన ఇంజక్షన్ మత్తు ప్రభావాన్ని తగ్గించేదే. రక్తం తగ్గిన శక్తిని నింపడానికే సెలైన్ బాటిల్ ఎక్కిస్తోంది. ప్రస్తుతానికి ఏ ప్రమాదమూ లేదనే చెప్పొచ్చు" చెప్పాడు డాక్టర్.

ముగ్గురి ముఖాల్లోనూ సంతోషం.

డాక్టరుతో సహా అందరూ బయటికి వెళ్ళారు. బెడ్‌పై చిన్ను అటూ ఇటూ మెల్లిగా కదులుతూ కళ్ళు తెరిచే ప్రయత్నం చేస్తున్నాడు.

డాక్టర్ మరొకసారి 'స్టెత్'తో పరీక్షించి 'ఓ.కే.' చెప్పి వెళ్ళిపోయాడు.

'అయ్యబాబోయ్ ఈ గుట్కా జోలికి ఇంకోసారి పోవద్దు' అనుకున్నాడు సందీప్.

చిన్ను ప్రాణాలతో బయటపడ్డందుకు వాడవాళ్ళందరూ సంతోషించారు. అసలు విషయం అందరికీ తెలిసిపోయింది. సందీప్ అందరి ముందూ సిగ్గుగా నిలబడ్డాడు.

ద్వా.నా.శాస్త్రికి పులికంటి సాహితీ సత్కృతి



ఆగష్టు 5వ తేదీ ఆదివారం తిరుపతిలో ప్రముఖ రచయిత, విమర్శకులు డాక్టర్ ద్వా.నా.శాస్త్రికి పులికంటి సాహితీసత్కృతి, పురస్కార ప్రదానం చేయబోతున్నట్టు వ్యవస్థాపక అధ్యక్షులు డా.పులికంటి కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ముప్పయి ఆరు పుస్తకాలు రచించి, ఇటీవల 60వ సంవత్సరంలోకి అడుగిడిన ద్వా.నా.శాస్త్రి సాహిత్యకృషికి అయిదువేల నగదు, జ్ఞాపికతో సత్కరించనున్నట్టు ఆయన ప్రకటించారు.

జీవజలం

నీటిది వివిధ విన్యాసాల ప్రస్థానం
మనసున సుగంధం పూస్తుంది
చూపుకు సప్తవర్ణం రాస్తుంది
సురాపానమై ప్రాణం పోస్తుంది
యమపాశమై ప్రాణం తీస్తుంది !
ఉషోదయంలో హిమబిందువు
గరికపువ్వు తలపై నాగరం
తొలిపొద్దు కాంతిరేఖలో
రత్నఖచిత ఆభరణం
మధ్యందిన మార్తాండుడి
తక్షణ వీక్షణానికి మాయం
బతుక్కి భాష్యం చెపుతూ
రెప్పపాటే జీవితం అంటుంది !
నీటి బుడ్డ బుడగ
ఉల్లిపొర అంబరం ధరించి
రంగుల తలంటు పోసి
చుక్కాని లేని నావై నడుస్తుంది
జీవితం బుద్బుద ప్రాయమంటూ
క్షణకాలం దృశ్యమై అదృశ్యం !
భూమాతకు రక్తనాళమై
పరుగులు తీసేనది
పల్లాన్ని వెతుక్కుంటూ
పంటపొలాల్ని పరామర్శిస్తూ
తడారిన గొంతుల్ని తడిపి
ధరణి శ్రేయస్సే ధ్యేయమంటూ
చరాచరాలకు జీవం పోస్తుంది !
జలరాశిని మోసి మోసి
బ్రద్ధలైన భూగర్భం
సునామీని నీళ్ళాడుతుంది
ప్రాణభయంతో పరుగెత్తే ప్రాణాల్ని
ఆదమరచి నిద్రించే ప్రాణుల్ని
ఉత్తుంగ తరంగాలు
పడగలై కాటు వేస్తాయి
ప్రాణం పోతున్న ప్రాణులకు
ప్రాణం పోసిన చేతులే
ప్రాణాలు తీస్తాయి !

– అడిగోపుల వెంకటరత్నమ్